## ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాగన సదస్సు

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.07**

మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి, మహబూబాబాద్ జిల్లా ఆద్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారి అధ్యక్షత జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుకు సంబంధించి లబ్ధి దారుల ఎంపిక మరియు గ్రౌన్డింగ్ ప్రక్రియ లో భాగంగా జిల్లా మరియు మండల కమిటీ సభ్యులకు జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంపై జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు మరియు బ్యాంకర్లకు అవగాహన కల్పించారు. ఈ పథకం కింద రూ.1.00 లక్ష విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు 90.శాతం సబ్సిడీతో అందించబడతాయని తెలిపారు. అలాగే రూ. 2.40 లక్షల విలువ గల పాడి గేదెలు, రూ.3 లక్షల విలువ గల గూడ్స్ ప్యాసింజర్ (త్రిచక్ర వాహనాలు 70 శాతం సబ్సిడీతో, రూ.3 నుండి 7 లక్షల విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ సెట్ యూనిట్లు 100 శాతం సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాల ద్వారా యువతకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మండల కమిటి ఆద్వర్యంలో యూనిట్లకు అర్హులైన ఎస్సీ అభ్యర్థులను గుర్తించి త్వరితగతిన షెడ్యూల్ ప్రకారం గ్రౌన్డింగ్ చేయాలని సూచించారు. బ్యాంకులు వాటిని వేగంగా పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాదాన్యత క్రమంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీనివాసరావు,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ యాదగిరి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, పశువైద్య శాఖ అధికారి కిరణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు.మునిసిపల్ కమీషనర్స్, సంబంధిత బ్యాంకు మేనేజర్స్, లైన్ డిపార్టుమెంటు అధికారులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు మమత మనుమరాలి బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపిపి,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో 13వ వార్డు సభ్యురాలు పిట్టల శ్యామల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 7, 2026:**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆసుపత్రుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, పనులు మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షమా.. నిన్ను నీవు చదువుకో!

నడుస్తున్న చరిత్రలో ఎన్నికల ప్రకరణం ఒకటి ముగిసింది. భారత ప్రజాస్వామిక ప్రతిపక్షానికి ఒక పరీక్షా ఘట్టం ప్రారంభమయింది. అవును, ప్రతిపక్షం ఆత్మశోధన చేసుకోవల్సిన సమయమిది. కఠోర సత్యాలను ఎదుర్కోవల్సిన సందర్భమిది. ప్రశ్నలు, నిస్సంశయంగా కఠిన ప్రశ్నలు, మనస్తాపం కలిగించే ప్రశ్నలు వేసుకోవల్సిన అగత్యమిది.రెండు సంవత్సరాల క్రితం లోక్‌సభ ఎన్నికలలో ప్రజల తీర్పు ఆశ్చర్యకరంగా ప్రతిపక్షానికి ఒక అవకాశాన్ని సమకూర్చింది. అయితే తదాది ఆ అవకాశం అంతకంతకూ కృశించిపోతోంది. ఇప్పుడు పూర్తిగా లేకుండా పోయింది. జాతీయ ఆధిపత్యం, సంపూర్ణ అధికారం అనే తన దీర్ఘకాలిక లక్ష్యసాధనలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రముఖ మైలురాయిని దాటింది.

## మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఇవాళ ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ప్ సీపీఓ దివ్య దేవరాజన్, బ్యాంకర్లు, స్త్రీ నిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాల రుణాల వడ్డీల కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు పేదరికం నుంచి బయట పడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణం అవుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఆఫీసు ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కళ్ల ముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీ టీమ్‌గా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఇలాంటి చర్యలకు ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతో శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు.

భాజపా శ్రేణుల దాడిని మాజీ మంత్రి హరీశ్‌రావు(ఝుతీఅంష్ట్ర ఝుశీ) ఖండించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆక్షేపించారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హరీశ్ రావు హెచ్చరించారు.

## వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో భూకబ్జా యత్నం.. తెదేపా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

తమపై దాడి చేశారని కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మొరపెట్టుకున్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని.. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలతో పాటు పలువురు పింఛన్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు. ఉద్యోగాల కోసం పలువురు, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు అందించాలని మరికొంత మంది అభ్యర్థనలు అందించారు.

## తమిళనాట అదే సందిగ్ధత..

మొదటి పేజీ తరువాయి

తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రెస్‌నోట్ విడుదల చేసింది. “ఇవాళ గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు” అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ (ఎఱయిఝఎ) ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో నిన్న గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు (మెజార్టీ మార్క్) సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

**విజయ్‌కు అనుమతి ఇవ్వాలి..**

ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే (ఎఱఅఎబ్ష్ఘుశ్రీఖఱ

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి కడియాల సత్యనారాయణ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: ఉబ్బనపల్లి ప్రసాద్ మే:07**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేవతల కాలం నుండి ఇప్పటివరకు పలు శుభకార్యాలకు ప్రతి ఒక్క కార్యానికి ముందుగా ఉండేది నాయి బ్రాహ్మణు లు (మంగలి) కులస్తులు ప్రతి కార్యంలో వారి పాత్ర ఉంటుంది మంగళ వాయిద్యం ముఖ్యమైన సందర్భం నాయి బ్రాహ్మణులు అనాది కాలం నుండి వైద్యులుగా మంగళ వాయిద్య కళాకారులుగా దేవాలయాల్లో కళ్యాణ కట్ట వద్ద ఉండేవారు అలాగే ఆస్థాన పండితులుగా చేతి వృత్తిదారులుగా ఎన్నో విధాలుగా వారు సేవలందిస్తూనే ఇప్పటికీ కొంతమంది ఉన్నారు అంతటి చరిత్ర కలిగిన నాయి బ్రాహ్మణ కుటుంబాలకు నాయి బ్రాహ్మణులకు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చోటు కల్పించాలని కల్పించకపోవడం వల్ల తీవ్ర నిరాశకు గురి చేసిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేకనేక మార్లు వినతిపత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు ఎన్నికల సమయంలో సభల్లో నాయి బ్రాహ్మణ వృత్తిని ముఖ్యమంత్రి గొప్పగా కొనియాడినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ వర్గంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు

నిజంగా నాయి బ్రాహ్మణుల పట్ల ప్రేమ దయ శ్రద్ధ ఉంటే వెంటనే ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్‌కు నాయి బ్రాహ్మణ వర్గానికే చెందిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆ నిధులు నేరుగా నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు

రాజకీయ ప్రమేయం లేకుండా కార్పొరేషన్ ద్వారా పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని వృత్తి ఆధారిత సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కడియాల సత్యనారాయణ హెచ్చరించారు

## వారానికో కొత్త కంపెనీ.. రోజుకో శంకుస్థాపన: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ప్రజా సమస్యలను వంద శాతం పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. సచివాలయంలో ఏడో విడత కలెక్టర్ల సదస్సులో అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందరం సమష్టిగా పని చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. సరిగా పరిపాలించకపోతే ప్రజలు ఆమోదించే అవకాశం లేదని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైందన్నారు.“ప్రజా సంతృప్తే నాకు కొలమానం. ప్రస్తుతం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారి మళ్లించింది. దీంతో కేంద్రం నిధులు ఇవ్వడం ఆపేసింది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. అభివృద్ధి లేకుంటే సంపద లేదు.. సంపద లేకుంటే సంక్షేమం లేదు.రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు”అని చంద్రబాబు అన్నారు.

## పాక్ నోరు మూయించి.. ప్రపంచానికి మన తలుపులు తెరచి..

మొదటి పేజీ తరువాయి

పహల్గాం ఊచకోతకు ప్రతీకారంగా ముష్కర మూకలపై ఆ రాత్రి ప్రతిధ్వనించింది ఆయుధాలు మాత్రమే కాదు... ప్రస్ఫుటించింది గతంలో కననీ, విననీ నయా రణనీతి. ఉలిక్కిపడింది ఉగ్రమూకలే కాదు... ఉక్కిరిబిక్కిరైంది పొరుగుదేశం దుర్నీతి.మన దౌత్యశక్తి పాక్ నోట మాట పెగలకుండా చేసింది. అంతేనా... ఈ రణం మన ఆయుధశక్తిని ప్రపంచానికి చాటి... వ్యాపారవ్యాప్తికీ కారణమైంది.... మొత్తంగా 88 గంటల ఈ ఆపరేషన్ భారతావని నొసటన విజయ సిందూరాన్ని దిద్ది నేటికి ఏడాది!‘2025, మే 6 అర్ధరాత్రి దాటాక.’.. శత్రుదేశానికి వెన్నులో వణుకు తెప్పించిన తేదీ, సమయం ఇది. యావత్ భారతావని సగర్వంతో ఉప్పొంగిన రోజు ఇది. ఈ రోజునే పాకిస్థాన్‌పై భారత్ ‘ఆపరేషన్ సిందూర్’తో విరుచుకుపడింది. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, వారి తండాలను క్షిపణులతో తుదముట్టించింది. ఈ దాడితో భారత సైనిక సామర్థ్యం ఏంటో ప్రపంచానికి చాటిచెప్పడం మాత్రమే కాదు.. దేశ భద్రత విషయంలో మన నియమాలను పునర్ నిర్వచించుకున్నామని, పరిమితులు, హద్దులు మార్చుకున్నామని శత్రువుకు గట్టి సందేశమిచ్చినట్లయింది..!

**గురిచూసి గుండెను కొట్టి...**

2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటక ప్రాంతంపై విరుచుకుపడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. వారికి బుద్ధిచెప్పాలని తీర్మానించుకున్న భారత్- మే 6వ తేదీ అర్ధరాత్రి దాటాక అదను చూసి దాయాదిపై నిప్పులు కురిపించింది. ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. జైషే మహ్మద్, లష్కరే తయ్యిబాకు చెందిన కీలక స్థావరాలను మట్టికరిపించింది. యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదసర్ అహ్మద్ సహా దాదాపు 100 మంది తీవ్రవాదులు హతమయ్యారు. భారత్ ప్రయోగించిన ఆయుధాలు పాకిస్థాన్, పీఓకే లోపలికి చొచ్చుకెళ్లి.. దాదాపు 9 తీవ్రవాద తయారీ కేంద్రాలను, వాటి మౌలిక సదుపాయాలను ధ్వంసంచేశాయి. లాంచ్ ప్యాడ్లను నేలమట్టం చేశాయి. సియాల్‌కోట్ నుంచి బహావల్‌పుర్ దాకా ఎక్కడా గురితప్పకుండా అనుకున్న లక్ష్యాల్ని ఛేదించాయి. నూర్‌ఖాన్ బేస్, సర్గోధా ఎయిర్‌బేస్‌లాంటి పాకిస్థాన్ కీలక సైనిక కేంద్రాలు ధ్వంసమయ్యాయి. సింగిల్ ఆపరేషన్‌లో 11 పాకిస్థానీ ఎయిర్‌బేస్‌లను భారత్ ధ్వంసంచేసింది. కేవలం 23 నిముషాల వ్యవధిలోనే భారత్ తన మిషన్‌ను పూర్తిచేసింది. ఊహించని ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్ ఉలిక్కిపడింది. ఆ తర్వాత ప్రతిదాడులకు పాల్పడింది. వాటిని మన సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. మొత్తంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై పోరాటం విషయంలో భారత్ తమ హద్దులను పునర్‌నిర్వచించుకున్నట్లయ్యింది. చివరకు పాకిస్థాన్ దిగివచ్చి యుద్ధ విరమణకు బతిమాలుకుంది. దీంతో మే 10 సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో ‘ఆపరేషన్ సిందూర్’ ఆగింది.

**అవకాశాలకు ‘ఆకాశ్’మే హద్దు...**

సంక్షోభాలు కొన్నిసార్లు సరికొత్త అవకాశాలను ముందుంచుతాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన డ్రోన్లు, ఏఐ ఆధారిత రక్షణ వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయి. మన గగనతల రక్షణ వ్యవస్థలు పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణుల్ని సమర్థంగా అడ్డుకున్నాయి. మన దేశీయ క్షిపణులు, ఆయుధాల పనితీరు యావత్ ప్రపంచాన్నీ ఆకర్షించింది. ముఖ్యంగా ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పనిచేశాయి. దీంతో ప్రపంచంలోని పలు దేశాలు మన ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. పెద్దఎత్తున ఒప్పందాలు చేసుకుంటున్నాయి. మొత్తంగా ఆపరేషన్ సిందూర్ మన ఆయుధ ఎగుమతి వ్యాపారానికీ పెద్ద ఊపునిచ్చింది.

## తిరుమల ప్రసాదం కల్తీ వ్యవహారం..

మొదటి పేజీ తరువాయి

కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా డీజీపీ, మెంబర్ కన్వీనర్‌గా న్యాయశాఖ కార్యదర్శిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏకసభ్య కమిటీ నివేదికలోని నిర్ణయాలు, సిఫార్సులను అమలు చేయగలిగే అంశాలను త్రిసభ్య కమిటీ పరిశీలించనుంది. న్యాయపరమైన చర్యలను సూచించడంతోపాటు నిర్దిష్ట కాలపరిమితికి ప్రాధాన్యం ఇచ్చి అమలు ప్రణాళికను రూపొందించనుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలును ప్రభావవంతంగా చేయడానికి సరైన పరిశీలనా కార్యాచరణను కమిటీ సూచించనుంది. వారం రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ను తప్పించిన తెదేపా అధిష్ఠానం

మొదటి పేజీ తరువాయి

అక్కడ పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ కసరత్తు ప్రారంభించింది.

పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా సహకరిస్తా: వర్మ

తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా పూర్తిగా సహకరిస్తానని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్న అధిష్టానం నిర్ణయంపై వర్మ స్పందించారు. “రకరకాల సమీకరణలతో మార్పులు జరుగుతుంటాయి. ఫైనల్‌గా పార్టీ బాగుండాలనేదే చూడాలి. మంత్రి నారా లోకేశ్‌తో మాట్లాడిన తర్వాతే పిఠాపురం తెదేపాలో నూతన కమిటీ ఏర్పాటు నిర్ణయం జరిగింది. పార్టీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చూస్తారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి నేను పూర్తిగా సహకరిస్తా” అని వర్మ తెలిపారు.

# నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 7, 2026: రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి దాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రం, చెన్నూర్ మండలం సోమనపల్లి, ఆస్నాద్ లలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా



అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతులు నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా కేంద్రాలలో రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు తాలు, తప్ప, మట్టి గడ్డలు, తేమ లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలం ఇందారం లోని జయలక్ష్మి రైస్ మిల్, భీమారం మండల కేంద్రంలోని సమత ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం చెన్నూర్, భీమారం లలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంటర్మీడియట్ గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోఆప్షన్ సభ్యుల ఎన్నికలకు హాజరైన ఎమ్మెల్యే కుంభం

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
భువనగిరి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మరియు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి పట్టణ సుందరీకరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భువనగిరి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, భువనగిరిలో




నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన మౌలిక సదుపాయాల పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. అనంతరం అతి త్వరలోనే గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్న ఆయన, మూసి నదిపై రూ.50 కోట్ల వ్యయంతో బ్రిడ్జి మంజూరైందన్నారు. అలాగే జూలూరు, అనాజీపురం, శివారెడ్డిగూడెం ప్రాంతాలకు సంబంధించిన బ్రిడ్జిల నిర్మాణ పనులు కూడా ప్రజాపాలనలో భాగంగా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించి కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు మరియు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 7, 2026: రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్



దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను క్రమంగా నిర్వర్తిస్తూ, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిచిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదాముల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 7, 2026: వరి ధాన్యం నిల్వచేసే గోదాముల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండలం గుండ్లపహాడ్, బెల్లంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం నిల్వ గోదాములను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న





ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, ఇతర గోదాముల సామర్థ్యం మొత్తం 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి రెవెన్యూ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ 6000 వేలు అమలు చేయాలి
### ---ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
బీబీనగర్:-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల, జమిలాపేట్, జియాపల్లి, రాయిరావుపేట్ గ్రామాలలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 1 నుండి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు



ఎదుర్కుంటున్న సమస్యలపైన సర్వే చేయాలని పిలుపు, జిల్లాలో అడ్డగూడూరులో సర్వేలో పాల్గొని వారి సమస్యలు తెలుసుకొని మాట్లాడుతున్న ఉపేందర్ గ్రామంలో సదరన్ సర్టిఫికెట్ యుడిఐడి కార్డ్ ఉన్న గత ఐదు సంవత్సరాల నుండి పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నామని కొంత మంది ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక బాధ పడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి వికలాంగులకి మంజూరు చేయాలని. ప్రభుత్వం వచ్చినాక వికలాంగులకు 6000 వేలు ఇస్తామని రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఎందుకు ప్రభుత్వం ఇవ్వడం లేదని, తక్షణమే పెన్షన్ పెంచి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామలలో కమిటీలు చిన్న గూడూరు, జానకాపూర్, సౌల రామారం గ్రామాలలో గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామిడి భగవంత రెడ్డి, నెమరగోముల గ్రామ నాయకురాలు తోక రాధా, పంపరి అనురాధ, తోక మల్లేశం, జమిలాపేట్ గ్రామ నాయకులు గడ్డం బాలరాజు, చిన్నాల బాలరాజు, సిహెచ్ గణేష్, జియాపల్లి గ్రామ నాయకులు ఎండి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి చెస్ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్



జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి చెస్ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఎండలకి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, శారీరక వృద్ధికి, మానసిక వృద్ధికి ఉపయోగపడే ఆటలాడుతూ వచ్చే అకాడమిక్ ఇయర్ నాటికి మీ లక్ష్యాన్ని చేరే విధంగా విద్య కై రెడీ కావాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోగలరని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబి నుంచి బయటపడండి: రైతులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిలుపు"

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 7
మహబూబబాద్ జిల్లాలో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి, సంస్థాగతయేతర రుణదాతల నుండి తీసుకున్న అధిక వడ్డీ రుణాలతో సతమతమవుతున్న రైతులకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో ఋణ మార్పిడి పథకం రూపొందించబడిందని అప్పుల ఊబి నుండి రైతులను రక్షించడానికి అందుబాటులో ఉన్న చట్టపరమైన మరియు ఆర్థిక వనరులపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది యాసాడి చెన్న మల్లా రెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ..ప్రైవేట్ వ్యక్తుల వద్ద తీసుకున్న అధిక వడ్డీ రుణాలను, తక్కువ వడ్డీతో




కూడిన బ్యాంకు రుణాలుగా ఎలా మార్చుకోవచ్చో వివరించారు. రైతులు తమకు ఎలాంటి న్యాయపరమైన సమస్యలున్నా జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 15100 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పలయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# నూతన గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో బంద్రాళ్ల పద్మ భర్త కీర్తిశేషులు వెంకటేష్ గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పెద్దలు గడ్డం బాల్ రెడ్డి, వార్డు సభ్యులు, తూర్పునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు, పాలకూరి శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు కుశంగల



దశరథ, ఈసారపు అచ్చయ్య గౌడ్, వనం వెంకటేష్ గౌడ్, దొనకొండ శ్రీనివాస్, ఈసారపు కృష్ణ గౌడ్, గోలన కొండ మహేష్, బోయపల్లి జైపాల్ రెడ్డి, ఈసారపు రవి గౌడ్, పలుసం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు,





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 7, 2026: సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మంద మకరందు గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్(ఐఏఎస్) ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని డిసిపి కార్యాలయంలో డి సి పి ఎ. భాస్కర్ (ఐపీఎస్) ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి



జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
బీబీనగర్ మండలం మక్త అనంతరం గ్రామానికి చెందిన కనకబోయిన నరసింహా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్నాబోయిన కిలందర్, ఉపసర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్, గుడి చైర్మన్ బింగి అయిలయ్య యాదవ్, సుదర్శన్, బీబీనగర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పాలంచి శ్రీకాంత్, పొట్ట శరత్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ విందులో ఆహారం కలుషితం.. 43 మందికి అస్వస్థత

కొత్తపేట, రావులపాలెం పట్టణం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామ శివారు రామ్మోహన్‌రావుపేటలో ఏర్పాటు చేసిన ఓ వివాహ విందులో ఆహారం కలుషితం కావడంతో 43 మంది అస్వస్థతకు గురయ్యారు. స్థానికంగా గిడ్డి శాంతారావు, లక్ష్మి దంపతుల కుమార్తె గిడ్డి సంధ్య వివాహం నేపథ్యంలో ఈ నెల 6(బుధవారం)న ఉదయం సుమారు 500 మందికి కోడి కూరతో విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అదే కూరను కొంతమందికి రాత్రి కూడా పెట్టారు. బంధువులు, గ్రామస్థులు భోజనాలు చేసి వెళ్లిపోయారు. గురువారం ఉదయం నుంచి గ్రామంలో ఒక్కొక్కరికి వాంతులు, విరేచనాలు కావడంతో సమీపంలోని వానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వరుస కట్టడం మొదలుపెట్టారు. వీరి సంఖ్య పెరగడంతో ప్రథమ చికిత్స అందించి అందరినీ అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అస్వస్థతకు గురైన వారిలో పురుషులు 16 మంది, మహిళలు 13, పిల్లలు 12, గర్భిణులు ఇద్దరు ఉన్నారు. వీరిలో గర్భిణులను స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యప్రసాద్, వ్యవసాయశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డీఎం అండ్ హెచ్‌వో దుర్గారావు దొర, జిల్లా జాయింట్ కలెక్టర్ నైదియా దేవి ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

# రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం,

**•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 7, 2026:**





రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినయ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితులలో సైతం జిల్లాలో రోజుకు 150 లారీల ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు జిల్లాలో గోదాములను అద్దెకు తీసుకుని కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీల ద్వారా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో సంబంధిత నగదును జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా చేయడం జరిగిందని, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ తో కలిసి చెన్నూర్ మున్సిపల్ కౌన్సిలర్లతో పట్టణ అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు పనులను వేగవంతం చేసి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రహదారి విస్తరణ, మురుగు కాలువల వ్యవస్థ నిర్మాణంలో భాగంగా నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల కారణంగా ఎవరికి ఎలాంటి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాలు కేటాయించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, స్థలం కోల్పోయిన వారికి టి డి ఆర్ లో వెసులుబాటు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో అనవసర పుకార్లను నమ్మవద్దని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 8 రేపటినుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**•వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 7**



మహబూబాబాద్ జిల్లా లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ ఆధ్వర్యంలో వరంగల్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యూ డి సి ఏ సహకారంతో మే 8 నుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం అవుతుందని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా క్రీడాకారులు సమ్మర్ క్రికెట్ కోచింగ్ లో పాల్గొని తమ యొక్క క్రీడా ప్రతిభను పెంచుకోవాలన్నారు ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం క్యాంప్లో క్రికెట్కు కావాల్సిన మెలుకువలు నేర్పుతున్నట్టు వెల్లడించారు ఈ సందర్భంగా క్యాంపు ద్వారా క్రికెట్ మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో ఐపీఎల్ మరియు రంజి జాతీయ జట్టుకు ఆడే విధంగా క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాల్సిందిగా మీ అజయ్ సారధి రెడ్డి కోరారు ఈ సందర్భంగా అసోసియేషన్ చీఫ్ కోచ్ మెతుకు కుమార్ మరియు బి సాద్విత్ రెడ్డి సహాయకులు సంతోష్ వినయ్ లను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు సంప్రదించవలసిన నెంబర్లు మెతుకు. కుమార్. 9885267524.బి, సాద్విత్ రెడ్డి.9848338036

# మహబూబాబాద్ ధాన్యం మార్కెట్‌లో రైతులు, కార్మికులకు మహిళా భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న మహబూబాబాద్ షీటీమ్ సిబ్బంది."

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 7**




మహబూబాబాద్ జిల్లా షీటీమ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ధాన్యం మార్కెట్‌లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది వ్యవసాయ మార్కెట్ కార్మికులు, రైతులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న వివక్ష, లింగ అసమానత, సెక్సిజం, మిసోజనీ, పితృస్వామ్య భావజాలం వల్ల కలిగే దుష్పరిణామాలపై షీటీమ్ సిబ్బంది ప్రజలకు వివరించారు. మహిళల భద్రత, గౌరవ రక్షణ కోసం అమల్లో ఉన్న పోక్సో యాక్ట్ -2013 గురించి అవగాహన కల్పిస్తూ, ఉద్యోగ స్థలాల్లో మహిళలపై వేధింపులు జరిగితే తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.అలాగే షీటీమ్ అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు, బాలికలకు షీటీమ్ ద్వారా ఎలాంటి రక్షణ, సహాయం అందుతుందనే విషయాలను ప్రజలకు తెలియజేశారు. బాలలపై జరుగుతున్న లైంగిక దాడులు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలల హక్కుల పరిరక్షణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు, యువత ప్రేమ పేరుతో మోసపోవడం, ఎలోపింగ్ వంటి సంఘటనలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళల అక్రమ రవాణా, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితులపై నమ్మకం పెట్టుకోరాదని, వ్యక్తిగత సమాచారం సోషల్ మీడియాలో పంచుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 1091, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, డయల్-100 సేవల గురించి వివరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు, సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే షీటీమ్ వాట్సాప్ నంబర్ 8712656935 కు సమాచారం అందించాలని కోరారు.ప్రజల్లో మహిళా భద్రత, బాలల రక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని షీటీమ్ ఎస్.ఐ సునందా తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, మార్కెట్ కార్మికులు షీటీమ్ చేపడుతున్న సేవలను అభినందించారు.

# ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**•సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**•---ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నగరి ప్రీతం**

**జనసముద్రం న్యూస్ / ఘట్కేసర్ మండల ప్రతినిధి:**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ డివిజన్ పరిధిలో మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రస్ యాదవ్ ఆదేశాల మేరకు ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నగరి ప్రీతం. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్ణయంలో జరుగుతున్న జ్యాప్యం అదేవిధంగా సంబంధిత కాంట్రాక్టర్ కు రావాల్సిన నిధుల కోసం డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ ని అదేవిధంగా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని కోరిన వెంటనే ఈ విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేపించినందుకు వారికి శ్రీధర్ బాబుకి,డీసీసీ అధ్యక్షులు వజ్రష్ యాదవ్ కి,మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డికి,ఈ కార్యక్రమనికి సహకరించిన ప్రతి ఇక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ,గత 17 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న నిర్మాణం వంతెన పనులు వల్ల ఘట్కేసర్ అదేవిధంగా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని,వారి ఓపికకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా నాయకులు డీసీసీ అధ్యక్షులు కూడా రావాల్సింది కానీ,జ్వరం రావడం వల్ల రాలేకపోయారని తెలిపారు.అనంతరం వంతెన నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి,యువతకి,జేఏసీ నాయకులకి, వివిధ హోదాలో ఉన్న నాయకులకు,మహిళలలకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,మాజీ సర్పంచ్ డక్కి రమేష్,కీసర గుట్ట ఆలయ డైరెక్టర్ సగ్గు అనిత,అమర్,కొమురవెల్లి ఆలయ ధర్మకర్త మెరుగు నరేష్ గౌడ్,మాజీ డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,మేకల దాసు,జేఏసీ నాయకులు ప్రమోద్,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫరూక్,ఉప్యాధ్యక్షులు నాగరాజు,ప్రభాకర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,ఉపాధ్యక్షులు రఫిక్,మాజీ వార్డు సభ్యులు వెంకట్ నారాయణ,నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు కాయుమ్, విజయ్,మడిపడిగే శంకర్, రామకృష్ణ, కడుపోల్ల రాజు,తోక రాజు,బాల్ రాజు,సత్తి రెడ్డి,సిరాజ్,బాబు,అష్రాఫ్,సల్మాన్ రాజ్, ప్రవీణ్,ఫాయుమ్,సాయి యాదవ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం, క్షేత్రస్థాయిలో నిత్యం తనిఖీలు నిర్వహించాలి,

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 7**



మహబూబాబాద్ జిల్లా, లో గ్రామాల అభివృద్ధిలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్ర కీలకం అని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సానిటేషన్, త్రాగునీరు సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాల అమలు, పెన్షన్ పరిశీలన ఆమోదం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి, ఓవర్ వాటర్ హెడ్ ట్యాంకర్, పరిశుభ్రత, మిషన్ భగీరథ నీరు సరఫరా, తదితర ప్రతి విభాగానికి సంబంధించిన పనులలో గ్రామపంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యులను చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవోలకు సూచించారు, పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడం కోసం ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిబంధన ప్రకారం కమిటీల ద్వారా మంజూరు చేసి అందించాలని ఇప్పటికే మంజూరు చేసిన వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు, మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరును అందిస్తూ ఇతర నీటి వనరులను ఏర్పరుచుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు, గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీన్ చేపిస్తూ ఉండాలని, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు, గ్రామస్థాయిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, లేబర్ టర్నోవర్ పెంచాలని తెలిపారు, అంతర్గత రోడ్ల, అభివృద్ధి పనులు పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, తదితర సదుపాయాలను ప్రజలకు అందిస్తూ పచ్చదనం పరిశుభ్రత పాటించాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రతిరోజు ఉదయం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు,గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉండాలని, అందుకు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో, (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి





**•బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్**

**•చింతపల్లి మండలం ఏవో కు వినతిపత్రం సమర్పించిన నేతలు.**

**చింతపల్లి, గురువారం మే 7 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతపల్లి మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శ్రావణకుమారికి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ, నల్గొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఈ ఏడాది రైతులు విస్తృతంగా మొక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం పంట కోత పూర్తై మార్కెటింగ్ దశకు చేరుకున్నప్పటికీ మండలంలో కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅన్నారు. మండలంలోని కుర్మేడ్ గ్రామం ప్రాంతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు మొక్కజొన్న కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారని, కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారం అమ్ముకునే అవకాశం లేకపోవడం వల్ల రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని తెలిపారు. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంలో లేదా సమీప ప్రాంతాల్లో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు సరైన ధర కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, సోమరాజు ప్రదీప్, గంగల వెంకయ్య, ఏర్పుల యాదగిరి, గడ్డి మహేందర్ తదితర రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం పై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బీజేపీ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి

**•బి.ఆర్.ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ పూర్వ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు.**

**జనసముద్రం న్యూస్ మే 7 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలపై దాడి చేయడం అంటే ప్రజల మీద దాడి చేసినట్టే, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రిగా ఉండి దాడులను ప్రోత్సహించడం అత్యంత బాధాకరంశాంతిభద్రతలను కాపాడే బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ దీపీ గుండాలతో దాడులు చేపించి, ప్రజలను భయాందోళన, చెందేలా చేయడం ఏంటిప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా?లిఏకంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరం. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను తెలంగాణ డి జి పి కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించిన మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**•10 వేల సాయం చేసిన మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి**

**చింతపల్లి, మే 7 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన వంకేశ్వరం రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రాములు భార్య వంకేశ్వరం పుల్లమ్మకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజలు కూడా రాములు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహ, కటపాక వెంకటయ్య, మర్ల శ్రీరాములు, ఉడుత లింగయ్య, సందే వెంకటయ్య, సందే నిరంజన్, సందే చంద్రయ్య, సందే రామలింగం, సందే రమేష్, వంకేశ్వరం సుధాకర్, వంకేశ్వరం శ్రీకాంత్, వంకేశ్వరం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో దబాయింపులు !




అకాల వర్షం
రైతుల నెత్తిన పిడుగు

## రైతుకు నష్టం.. వినియోగదారుడికి భారం.. లాభాలేవరు గడిస్తున్నారు?

ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్ల అన్నది ఓ పజల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని అయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్ల పెద్ద ఎత్తున ఎక్కడా కానరాఅవడం లేదు. దీనికితోడు అకాల వర్షాలు రైతుల నెత్తిన పిడుగు పడేసింది.

### అకాల వర్షం.. తడిసిన ధాన్యం



- మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడికి ముద్దయింది.
- గాలులతో కూడిన వర్షాలతో ధాన్యం మట్టిలో కలిసిపోయింది.
- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.
- కోతలు కోసి తెచ్చిన ధాన్యం తడిసి రైతులకు కోలుకోలేని దెబ్బ.
- ధాన్యం కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు.
- మంత్రులు, అధికారులు పరిశీలించి రైతులను అదుకుంటామని హామీ.

### రైతుల ఆవేదన

“ కొనుగోళ్ల వేగంగా చేస్తే మా ధాన్యం తడిసేది కాదు. కుప్పల చుట్టూ వర్షం నీటిని చూస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.



### రాజకీయాల మాటలు

**తెలంగాణ**

- అసలు ధాన్యమే కొనడం లేదు : బీఅర్ఎస్
- మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు.
- తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
- బీఅర్ఎస్ విష్ణ ప్రవారం చేస్తోందన్నారు.

**ఆంధ్రప్రదేశ్**



- ధాన్యం కొనుగోళ్ల సజావుగా సాగుతున్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెప్పారు.


### సమస్య ఎక్కడుంది?

- కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్యడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు.
- పంటలు బాగానే పండుతున్నాయి, గోదాముల్లో ఫుల్లుగా ఉన్నాయి.
- రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు.
- పంజాబ్, హర్యానా పంటి రాష్ట్రాల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడ ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి.
- గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి.
- ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగదారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది.
- మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేవవ పట్టునట్టూ వ్యవహరిస్తున్నాయి.

“ వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారంను సేకరిస్తోందా లేక అడ్డు అదుపు లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

### ప్రయోజనం ఎవరికి?

మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే.



### గోధుమల ధరల వ్యత్యాసం

**రైతు అమ్మే ధర (హోల్సేల్ మార్కెట్)**

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్
జీలో గోధుమల ధర
**₹23 - ₹25**
చాలా వరకు రూ.25.85 (MSP కంటే తక్కువ)

| MSP (2024-25) | MSP (2025-26) |
|---|---|
| క్వింటాలకు రూ.2,425 | క్వింటాలకు రూ.2,585 |

అంతరం ఎక్కడికి?

**వినియోగదారుడు కొనేది (రిటైల్ మార్కెట్)**

| జీలో గోధుమ పిండి ధర | బ్రాండెడ్ ఉత్పత్తులు |
|---|---|
| ₹36 - ₹40 | ₹40 - ₹50 |






### ఇది ఎతది నష్టం?

- రైతుకు గిట్టుబాటు లేదు
- వినియోగదారుడికి ఉపశమనం లేదు
- లాభాలు దళారులకే

### పరిష్కారం మార్గం

- కొనుగోలు విధానాల్లో పారదర్శకత
- MSP చట్టుబద్ధతను పటిష్టం చేయాలి
- ధాన్యం సేకరణ అన్ని రాష్ట్రాల్లో పెంపు చేయాలి
- ధరల పర్యవేక్షణను పకడ్బందీగా అమలు చేయాలి
- రైతు - వినియోగదారుడికి సమాన న్యాయం చేయాలి

**రైతుకు న్యాయం**
**వినియోగదారుడికి ఉపశమనం**
**అప్పుడే సాధ్యం!**





# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# అగధ టీజర్ విడుదల




కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ఓటిటిలోకి తిమ్మరాజుపల్లి టీవీ




హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి.మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అ÷-దదెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొటె). ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అన్నది మిగిలిన కథ.



# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

# పాట వివాదం.. క్షమాపణ చెప్పిన నోరా ఫతేహి

'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. జాతీయ మహిళా కమిషన్ ఎదుట గురువారం హాజరైన నటి నోరా ఫతేహి క్షమాపణ చెప్పారు. ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, అయినా నటిగా బాధ్యతగా ఉండాలన్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. దిద్దుబాటు చర్యగా పలువురు అనాథ బాలికల చదువుకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ జాతీయ మహిళా కమిషన్‌కు లిఖిత పూర్వక క్షమాపణను ఇప్పటికే సమర్పించిన సంగతి తెలిసిందే. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారిత దిశగా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా, దిద్దుబాటు చర్యగా 50మంది ఆదివాసీ బాలికల విద్యకు ఆర్థిక సహాయం అందిస్తానని సంజయ్ దత్ హామీ ఇచ్చినట్లు ఎన్‌సీడబ్ల్యూ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది. ఈ చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ కంపెనీ ప్రతినిధులు గౌతమ్ కె.ఎం, సుప్రీత్, గీత రచయిత రకీబ్ ఆలం, చిత్ర దర్శకుడు కిరణ్ కుమార్ అలియాస్ ప్రేమ్‌తో పాటు ఈ పాటకు సంబంధించిన ఇతర వ్యక్తులు కమిషన్ ముందు హాజరై, క్షమాపణలు తెలిపారు.

ధ్రువ సర్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చింది. మూవీ రిలీజ్‌కు ముందే పాట వివాదంలో చిక్కుకుంది. ఈ పాటలో సంజయ్ దత్, నోరా ఫతేహి నటించడం గమనార్హం.



## పోలవరంలో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు ఘన సత్కారం

### వివాహ శుభకార్యానికి విచ్చేసిన ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన కొవ్వాసు జగదీశ్వరి

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే 07,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, పోలవరం మండలంలోని ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు మేనల్లుడు వివాహ శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పుట్టా మహేష్ యాదవ్‌ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా జగదీశ్వరి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుకరించారు, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కూడా ఇరువురు స్వల్పంగా చర్చించినట్లు సమాచారం.



పోలవరం ప్రాంత ప్రజలతో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఆత్మీయంగా మమేకమయ్యారు, వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఎంపీకి ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.

## శ్రీవారి వైఖానస ఆగమ పాఠశాల పథకానికి విరాళం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైఖానస ఆగమ పాఠశాల పథకానికి గురువారం కొవ్వూరు వాస్తవ్యులు పాళ్ళ మాణిక్యాంబ కుటుంబ సభ్యులు రూ. 1,00,005/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, పత్రాన్ని అందజేశారు.



దాతకు పత్రాన్ని అందజేస్తున్న ఏఈవో మెట్టపల్లి దుర్గారావు.

## ముప్పై రోజుల్లో.. ఒకే గ్రామం.. నాలుగు అడుగులు.



తూర్పుగోదావరి/సీతానగరం/మే 07/ జనసముద్రం న్యూస్:

మండలంలోని సింగవరం గ్రామంలో గురువారం "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" కార్యక్రమం ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఒక నెలలో ఒక గ్రామానికి నాలుగు పర్యటనలు ప్రతి గురువారం నిర్వహించి, గ్రామాల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ల్యాండ్, ఇసుక ర్యాంపు, ఎలక్ట్రికల్ వంటి గ్రీవెన్సును అధికారులు స్వీకరించారు. వీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గౌతమ్, ఆర్ఐ నవీన్, పంచాయతీ ఏఈ జాయిల్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వి.వినోలిని, వీఆర్వో గంగరాజు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రెవరెండ్ పాస్టర్ ఆరుమల్ల సుధాకర్ తనయుడు ఇశ్రాయేల్ వెడ్స్ సమీరా వివాహ వేడుక

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల,మే 7:

మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం నందు మందాది ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ క్రీస్తు లూథరన్ దేవాలయం పాస్టర్ ఆరుమల్ల సుధాకర్ సువార్తమ్మల తనయుడు ఆరమళ్ళ ఇశ్రాయేల్ వెడ్స్ సమీరా వివాహ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహాన్ని ఏ ఈ ఎల్ సి వెస్ట్ గుంటూరు సీనడ్ పల్నాడు ఫీల్డ్ బిషప్ జంగాల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వివాహాన్ని జరిపించారు. ఈ వివాహ వేడుకలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, ఏపీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఎవర్నెస్ ఆర్గనేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏఈఎల్ సి పల్నాడు ఫీల్డ్ సెక్రటరీ అల్లి యాకోబు,పాస్టర్రెవరెండ్బిజేమ్స్, పాల్గొని వధూవరులను ఆశీర్వదించివారికివివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ వీరిద్దరి దాంపత్య జీవితం నిండా నూరేళ్ళు సుఖసంతోషాలతో సాగాలని కోరారు. ఈ వివాహ వేడుకలో పాస్టర్ మాచర్ల యేసయ్య, వివిధ సంఘాల క్రైస్తవ విశ్వాసులు, ప్రజలు పాల్గొని





వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వచ్చిన అతిధులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు.

## వైయస్సార్సీపి పాలనలో విద్యారంగంలో విన్యూత మార్పులకు శ్రీకారం

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.





నెల్లూరు, మే 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపీ పాలనలో విద్యారంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం పేదల పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదువుతుంటే కూటమి నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు నాడు ఇంగ్లిష్ మీడియం వ్యతిరేకించిన వాళ్లంతా హైకోర్టు వ్యాఖ్యలను ఖండించగలరా?ప్రణాళిక ప్రకారం వైయస్ జగన్ మీద విష ప్రచారం చేశారు. కూటమి పాలనలో పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఆర్వో వాటర్ ప్లాంట్లు పనిచేయడం లేదు. కనీసం నాణ్యమైన మధ్యాహ్న భోజనం కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. పేద పిల్లలకు చదువులు దూరం చేసే కుట్ర జరుగుతోంది. వైయస్ జగన్ ఐదేళ్ల కృషి వల్లే పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకున్నంతా మాత్రాన ఆ క్రెడిట్ కూటమి ప్రభుత్వానికి రాదు- ఉద్యోగులకు రావాల్సిన బకాయిలపై వెనక్కి తగ్గాల్సిన పనిలేదు. అందరూ సంఘటితమై పోరాడాలి. పీఆర్సీ, డీఏ, ఐఆర్‌లపై ప్రశ్నించకుండా జీతాలు తగ్గిస్తామని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు.

## విద్యే విజయానికి తొలిమెట్టు.. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎమ్మెల్యే ఘన సత్కారం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.

విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యే మనిషి జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు. ప్రకాశరావుపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 550 కంటే ఎక్కువ మార్కులు సాధించి, తమ పాఠశాల స్థాయిల్లో మొదటి మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థుల కృషిని ఎమ్మెల్యే కొనియాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏ విషయంలోనూ తక్కువ కాదని, క్రమశిక్షణతో



ప్రతిభావంతులైన విద్యార్థులతో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

కష్టపడితేఅద్భుతాలుసృష్టించవచ్చని" ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ప్రతిభావంతులైన ప్రతి విద్యార్థికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, వారికి ,వారి తల్లిదండ్రులకు ఆత్మీయంగా భోజన వసతిని ఏర్పాటు చేయడం విశేషం. ప్రజాప్రతినిధిగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్తుపై



విద్యార్థి తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే .

ఆయన చూపిస్తున్న చొరవను ఉపాధ్యాయులు , స్థానికులు కొనియాడారు. "కష్టపడి చదివితే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవచ్చు" అని ఎమ్మెల్యే ఇచ్చిన స్ఫూర్తిదాయక సందేశం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆశాజ్యోతి.... మాజీ సీఎం దామోదరం సంజీవయ్య స్మృతికి నివాళులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 8

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో అత్యంత ఆదర్శవంతమైన, నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, భారతదేశ తొలి దళిత ముఖ్యమంత్రి , దళితుల ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారి 54వ వర్ధంతిని ఎమ్మిగనూరులోని దామోదరం సంజీవయ్య నగర్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మాల మహానాడు పట్టణ అధ్యక్షురాలు అమరావతి మరియు పట్టణ అధ్యక్షుడు సత్యఆధ్వర్యం వహించగా, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంజీవయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు యం. మధు బాబు మాట్లాడుతూ "స్వర్గీయ దామోదరం సంజీవయ్య సామాన్య కుటుంబం నుంచి వచ్చి తన కష్టంతో, ప్రజాసేవతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎదిగిన మహానేత. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం.





రాజకీయాల్లో పదవులకోసం కాకుండా,ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే అన్న నమ్మకంతో పని చేసిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య . దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.

ఈరోజు సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం, దళితుల హక్కుల కోసం మాట్లాడుతున్న ప్రతి ఒక్కరికీ దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం.దళిత బిడ్డ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలడని నిరూపించిన గొప్ప వ్యక్తిత్వం ఆయనది. అలాంటి మహానేతను యువత మరవకూడదు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత.

ప్రస్తుతం దళితులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది. విద్య, ఉద్యోగాలు, రాజకీయ హక్కుల్లో దళితులకు సముచిత స్థానం కల్పించాలంటే సంజీవయ్య గారి ఆలోచనలను ఆచరణలో పెట్టాలి. మాల మహానాడు సమితి ఎల్లప్పుడూ దళితుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాల మహానాడు నాయకులు, కడివెళ్ల ఈరన్న (మహారాజ్), జెట్టప్ప, వెంకటపతి,అగ్రహారం సత్య, వెంకటేష్, హుసేని, విజయ్, జయలక్ష్మి, చిన్న లక్ష్మి,తాయమ్మ, లక్ష్మి యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల్లేని సుపరిపాలనే చంద్రబాబు లక్ష్యం..!

### ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 07

సమస్యల్లేని సుపరిపాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందించిన అర్జీలను ఆయన స్వీకరించారు. రెవిన్యూ, వైసీపీ హయంలో జరిగిన భూ మాఫియా, నూతన పింఛన్లు మంజూరు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ ట్రాన్స్ ఫారమ్ దొంగతనాలు వంటి పలు సమస్యలపై బాధితులు ఎమ్మెల్యేకు అర్జీల ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అలానే ప్రజా సమస్యలపై జవాబుదారీతనం పెంచేలా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అలానే గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు రైతుల భూములను వారికి తెలియకుండా బ్యాంకుల్లో తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలపై దర్యాప్తు చేయించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో







భాగంగా ముందుగా మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి శంకర్, దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యం, తహశీల్దార్ వరకుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఎవో అమీర్ రెడ్డి, ఆర్ డబ్యూ ఎస్ ఏఈ బాబు నాయక్, హౌసింగ్ ఏఈ ఎస్తేరు రాణి, పీఆర్ ఏఈ సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో రాజు, ఏపివో మల్లికార్జునరావు, ఏపీఎం నరేష్ రెడ్డి, టీడీపీ మండలఅధ్యక్షులు జానికిరామయ్య, పార్టీ నాయకులు లింగా రమేష్, సింగు నాగేశ్వరరావు, సుబ్బారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్తులకు ముఖ్యమంత్రిసహాయనిధిసంజీవినిలాఉపమోగపడు తోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి

జనసముద్రంన్యూస్, మాచర్ల,మే 7;

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం మాచర్ల పట్టణంలోని పెన్షనర్ అసోసియేషన్ భవనం నందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మొదటగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, ఏపీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మన్యం వీరుడు, విప్లవ యోధుడు,స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజువర్ధంతి



కార్యక్రమాన్ని జరుపుకోవటం గర్వంగా ఉందని ఆయన 1897, జూలై 4న అల్లూరి సీతారామ జిల్లా భీమునిపట్నం పాణ్యం గ్రామంలో జన్మించారని, 1927 మే 7న మరణించడం జరిగిందని;ఆయన 27 సంవత్సరాలు వయసులోనే బ్రిటిష్ పాలకులను ఎదిరించి గిరిజన హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని యువత అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవటం జరిగింది.

కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకుడు కడియం అన్నారావు, సీనియర్ దళిత నాయకుడు దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆరోగ్యం పారిశుద్ధ్యంపై ఆధారం..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , మే 07**


గ్రామాల్లో ప్రజారోగ్యం పారిశుద్ధ్యంపై ఆధారపడి ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక ఎంపీడివో కార్యాలయంలో గ్రామీణ చెత్త సేకరణకు వినియోగించే నూతన పుష్ కార్టు బండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, పారిశుద్ధ్య సిబ్బందికి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,చెత్త నుంచి సంపద సృష్టించే అనేక విధానాలను పంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి అవగాహనపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో




పలువురు అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# దానాల్లోకెల్లా రక్తదానం మహత్తమైంది..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 07**

దానాల్లోకెల్లా రక్తదానం మహత్తమైందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రసూతి సమయంలో రక్తహీనతతో బాధపడే మహిళల కోసం రక్తాన్ని సేకరించేందుకు క్యాంపు నిర్వహిచడం ఆదర్శప్రాయమని వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కేపీ చారి, అభివృద్ధి కమిటి సభ్యులు మాచర్ల వాసు, దుర్గా, తదితర వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల , మే 7 :**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య, భారతదేశ రాజకీయ చరిత్రలో చెరగని స్థానాన్ని సంపాదించుకొని, వర్తమానం రాజకీయ నేతలకు దేశంలోనే మొట్టమొదటి సారి, సామాజిక పెన్షన్ లను ప్రవేశపెట్టి, 6 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత నేత, దామోదరం సంజీవయ్య కి జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు.


దామోదరం సంజీవయ్య



నవులూరి శివారెడ్డి

# ఎమ్మెల్యే జూలకంటి కి వినతి పత్రం అందజేసిన వడ్డె మధుసూదనరావు




**జనసముద్రంన్యూస్, దుర్గి, మే 7:**

07/05/2026 గురువారం పల్నాడు జిల్లా, దుర్గి లోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ లో మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి దళిత బహుజన ఫ్రంట్ పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె.మధుసూదనరావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతిపత్రం లో ధర్మవరం గ్రామం మసీద్ ఎదురు అంబేద్కర్ కాలనీ (ఎస్సీ మాల) లోని ఒక బజార్ లో కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి లైట్లు వేయించాలని, బుగ్గ వాగు మంచినీరు ప్రతి ఇంటికి ట్యాపులు ద్వారా ఏర్పాటు చేయాలని, బజార్ లో రోజువారీ నీటి సరఫరా లేదు మొదలైన సమస్యలను ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కి వడ్డె మధుసూదనరావు తీసుకెళ్ళటం జరిగింది.


తేది: 07-05-2026.
ప్రజాదర్బార్
స్థలం: దుర్గి
Cell: 9989124393.

# సీతానగరం గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 07/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు టి. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రతినిధి డాక్టర్ సత్యం రమేష్ బాబు ముఖ్య అతిథిగాహాజరయ్యారు. విద్యార్థులకు కథలుకథానికలలో "పాపం చేప కథ" కథను చదివి, పుస్తక సమీక్ష,పుస్తక పఠనం నిర్వహించారు."ధనం కూడబెట్టి" మరియు "అనగనగా రాగంమతి శైలు చేయుచుండు" తెలుగు పద్యములు పి. హర్ష మరియు పి. తన్విత తెలుగు పద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథి రమేష్ బాబు విద్యార్థులకు చదరంగం పోటీలను నిర్వహించి, అనంతరం వారికి బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# పారిశుద్ధ్యపై నిర్లక్ష్యం తగదు..!

- ప్రణాళికబద్ధంగా పట్టణాభివృద్ధి..!
- 22, 23, 13వ వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే..!

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 07**

మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్యంపై సిబ్బంది నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం పట్టణ పరిధిలోని 22, 23, 13వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా బైపాస్ పక్కన ఉన్న 22వ వార్డులో నూతనంగా నిర్మించాల్సిన రోడ్డును పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి జంక్షన్ వద్దనున్న ఇందిరమ్మ కాలనీలోని మౌళిక వసతులను సమీక్షించారు. నూతనంగా నిర్మించిన రోడ్డును పరిశీలించారు. స్థానికులతో ముఖాముఖీ నిర్వహించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత 23వ వార్డులోని యాదవ బజారులోని పలు సమస్యలను పర్యవేక్షించారు. వార్డుల్లో పెద్దవారిని స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వంలో మాచర్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని, ఆయనకు మీ మద్దతు, ఆశీస్సులు ఎప్పుడూ కావాలని కోరారు. అలానే యాదవ బజారులో చిన్న హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న పేరమ్మను పలకరించి, ఆమె చేతుల మీదిగా దోశ పోయించుకుని, టిఫిన్ చేస్తూ.. స్థానికంగా ఉన్న సమస్యలను, కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను అక్కడికి వచ్చిన మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత వడ్డె ఓబన్న సెంటర్ నందు టీడీపీ సీనియర్ నాయకులైన గంగులు టీ స్టాల్ లో కూటమి పార్టీ నాయకులతో కలిసి కాఫీ తాగి, పట్టణ అభివృద్ధిపై చర్చించారు.





ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షులు దుర్గారావు, పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, కజ్జం సైదయ్య, మున్నా రాంబాబు, కొమెర అనంత రాములు, మున్నా హనుమంతరావు, వజ్రం నాయక్, సినిమా హాల్ జానీ,అడవి రాముడు, కామనబోయిన రవి, లింగయ్య, మంజుల అంజి, శాంతి, మంజుల వెంకటేశ్వర్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు పట్టణంలోని ఎమ్మెల్యే పర్యటన వివరాలు..**

శుక్రవారం ఉదయం 7.30 నిమిషాలకు ఎమ్మెల్యే జూలకంటి మున్సిపాలిటి పరిధిలోని 3,9,10వ వార్డుల్లో పర్యటించనున్నారు. వార్డుల్లో జరగవల్సిన, జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. స్థానికులతో ముఖాముఖీ నిర్వహించి, నేరుగా సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. కావున ఈ పర్యటనలో అన్నీ శాఖల అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని శాసన సభ్యుల వారి కార్యాలయం మీడియాకు తెల్పింది.

# ఎమ్మిగనూరు నూతన సిఐగా కంబగిరి రాముడు బాధ్యతల స్వీకరణ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 8**

ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కంబగిరి రాముడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న పాత సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులను కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ( Vacancy reserve VR ) కు బదిలీ చేశారు. శ్రీనివాసులు ఎ= కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కంబగిరి రాముడు నియమితులయ్యారు. కంబగిరి రాముడు గతంలో కర్నూల్ లో సిఐగా విధులు నిర్వహించారు.

నేరాల నియంత్రణే లక్ష్యం:నూతన CI బాధ్యతలు స్వీకరించిన కంబగిరి రాముడు



అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తమ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడమే ప్రథమ ప్రాధాన్యత అన్నారు. ప్రజలతో పోలీస్ శాఖకు సత్సంబంధాలు ఉంటాయని, రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మహిళా భద్రత, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

స్వాగతం పలికిన సిబ్బంది

నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కంబగిరి రాముడుకు స్థానిక ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, ఎర్రన్న మరియు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

# జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వారి సేవలు వెలకట్టలేనివి



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 07**
**(రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి సేవలు వెలకట్టలేనివని పేద ప్రజలకు వారు అందిస్తున్న సేవలు ప్రస్తుత సమాజంలో వెల కట్టలేని విధముగా సేవలు అందిస్తున్నారని వృద్ధాప్య పెన్షన్ కు నోసుకొని వృద్ధుల ను మోటార్ సైకిల్ ద్వారా ను లేదా ఆటోల ద్వారాను బార్బర్ వద్దకు తీసుకెళ్లి వారికి సవరం చేపించి వారికి స్వయంగా వారే స్నానం చేపిస్తూ వారు అందిస్తున్న సేవలు దేశానికే గర్వకారణమని శాశ్వత నిత్య అన్నదాతగా నిత్యం అన్నదానం చేస్తూ ఎలాంటి రూపాయి గాని రొక్కంగానే ఆశించకుండా వృద్ధులకు సేవలు అందిస్తూ పేద పిల్లలకు సేవలు అందిస్తూ పెళ్లిరోజులకు పుట్టినరోజులకు మరి ఏ ఇతర శు భకార్యాలకైనా నిత్యవసర సరుకులు అందించమని కోరుతూ డబ్బులు అవసరం లేదంటూ కులం అవసరం లేదంటూ మతం అవసరం లేదంటూ రాజకీయాలు అవసరం లేదంటూ రాజకీయ వర్గాలు అవసరం లేదంటూ సేవలు అందిస్తున్న నిత్య అన్నదాత 2011 సంవత్సరంలో సమాజ సేవను ఎంచుకొనిఅప్పటినుండిఇప్పటివరకు16సంవత్సరా లు గా సేవలు అందిస్తూ ఎంతోమంది పేద మహిళలు వివాహ ఖర్చులకు నిత్యవసర సరుకులు మరియు కొంతమేర నగదు సహాయం చేస్తూ ఎన్నో కుటుంబాలకు జీవనజ్యోతి సురక్ష పథకం కింద కుటుంబ పెద్ద మంచానికి పరిమితైన కుటుంబాలకు పెన్షన్ రూపంలో జీవనజ్యోతి సురక్ష పథకం కింద పెన్షన్ అందిస్తూ పేద కుటుంబంలో కుటుంబ యజమాని మరణిస్తే అంత్యక్రియల నిమిత్తం నగదు సహాయము అందజేయడం కుటుంబ పెద్ద అనారోగ్యంతో ఇబ్బంది పడితే వారికి విరాళంగా నగదు సహాయం అందించడం వారు అందిస్తున్న సేవలు దేశానికి గర్వకారణమని కడప జిల్లా కేంద్రంలో కలెక్టర్ శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ మండల అభివృద్ధి అధికారిక అవార్డు అందుకున్న విశ్రాంత పుల్లంపేట మండల అభివృద్ధి అధికారి నల్లమారు ప్రభాకర్ రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గం మెడికల్ డిపార్ట్మెంట్ ఎన్జీవో ప్రెసిడెంట్ గా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న అప్పటి కడప జిల్లా కలెక్టర్ పి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అవార్డు అందుకున్న విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత అధికారులుగా తీర్చిదిద్ది ప్రస్తుతం చిన్మయ చిన్మయారణ్యం సేవ ఆశ్రమం ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న ముక్కా వారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కొత్త నారాయణరెడ్డి మరి కొంతమంది మేధావులు ప్రత్యేకంగా పత్రికారంగానికి తెలిపారు

# భీమవరం లో రొయ్యల ఫ్యాక్టరీల కాలుష్యం

**భీమవరం మే 07**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

భీమవరం మండల పరిసరాలలో పరిసరాల్లో ఏర్పాటు చేసిన రొయ్యల ఫ్యాక్టరీలు కారణంగా తీవ్ర పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న దుర్వాసన, వ్యర్థ జలాలు గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భరించలేని దుర్వాసన వ్యాపించి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

ఫ్యాక్టరీ నుంచి విడుదల అవుతున్న కలుషిత జలాలు కాలువల ద్వారా చెరువులు, వ్యవసాయ భూముల్లోకి చేరుతున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో పంటలు దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ రహదారులు గుండా కంపెనీలకు చెందిన భారీ వాహనాలు ఐస్ నీళ్లతో తిరగడం వల్ల రహదారులు పూర్తి స్థాయిలో ధ్వంసం అవుతున్నాయని దీనివలన రహదారి ప్రయాణం గా




మారుతుంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశీలించి ఫ్యాక్టరీల పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు ఏవి?

## నెలాంతపు ఖర్చుల బిల్లులు రాక ఇబ్బందుల్లో పంచాయితీలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.07.**

స్వర్ణపంచాయితీలకుచెందినసైట్ మొరాయించటంతో జిల్లాలోని పంచాయితీల్లో నెలాంతపు బిల్లులు కాకపోవటంతో ఇబ్బందులు తలెత్తాయి. కష్ణాజిల్లాలో 486గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ స్వర్ణ పంచాయితి సైట్ తెరుచుకోవటం లేదు. కేవలం ఆ సైట్‌లో మార్పులు...చేర్పులు చేసేందుకే సైట్‌ను తెరవటం లేదన్న వాదనలు పంచాయితీ కార్యాలయాల్లో వినబడుతున్నాయి. ఈ కారణంగా కనీసం చీపురు కొనాలన్నా...డబ్బుల్లేక మైనర్ పంచాయితీలతో పాటు మేజర్ పంచాయితీలతో సహా ఆర్థిక ఇబ్బందులతో అలమటిస్తున్నాయి. ఈ కారణంగా పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు



లేకుండా పోయాయి. గత మార్చి నెల నుంచే పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించటం లేదంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ప్రత్యేకాధికారుల పాలనలో నెలాంతపు ఖర్చుల బిల్లులు రాక ఇబ్బందుల్లో పంచాయితీలు ఉన్నాయి. పారిశుధ్యంతో పాటు మంచినీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ బిల్లులు ఒకటేమిటి ఎన్నో రకాల బిల్లులు కాకపోవటంతో గ్రామ కార్యదర్శులు ఈ పంచాయితి పరిపాలన సాధ్యం కాదని చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వర్ణ పంచాయితి సైట్‌ను ప్రారంభించి పంచాయితి పరిపాలనను సుగమం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. కష్ణాజిల్లాలో శుక్రవారం నుంచి స్వర్ణ పంచాయితి సైట్ తెరుచుకోనున్నట్లు జిల్లా పంచాయితీరాజ్ అధికారి ధనలక్ష్మి వివరణ ఇచ్చారు. ఇప్పటికే జిల్లాలో 350పంచాయితీల వరకు బిల్లుల నివేదికలు తమకు వచ్చాయన్నారు. గురువారమే వాటిని చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇంకా మిగిలిన పంచాయితీల్లో బిల్లులు, వేతనాలు కూడా వెంటనే చెల్లించేందుకు సత్వర చర్యలు తీసుకున్నట్లు ధనలక్ష్మి పేర్కొన్నారు.

# పాత రికార్డులు మాయం.... దోచిపెట్టడం ఖాయం.?.?

## బద్వేల్ టు కృష్ణపట్నం కొత్త హైవే....భూ సేకరణ లో భూచోళ్లు !!!

**నెల్లూరు, మే7,జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఏపీలో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించి లైన్ క్లియర్ అయ్యింది. కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవేను బద్వేల్ టు కృష్ణపట్నం మధ్య రూ. 3,397.46 కోట్లతో దాదాపు 108 కిలోమీటర్ల పొడువున నిర్మించనున్నారు. ఈ హైవేతో రాయలసీమ నుంచి కృష్ణపట్నం పోర్టుకు కనెక్టవిటీ ఉంటుంది.

హైవే పూర్తి చేస్తే బద్వేల్-కృష్ణపట్నం మధ్య దూరం దాదాపు 34 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.. అంటే 142 కి.మీ. నుంచి 108.13 కిలోమీటర్లు అవుతుంది.ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే కడప జిల్లా గోపవరం (ఎన్‌హెచ్-67) నుంచి ప్రారంభమై.. కృష్ణపట్నం పోర్టు (నేషనల్ హైవే 16)ను కలుపుతుంది. ఇప్పటికే భూ సేకరణ కోసం రూ.255.64 కోట్లు మంజూరు చేశారు.అయితే బద్వేల్-కృష్ణపట్నం(ఎన్‌హెచ్-67) జాతీయ రహదారి కొరకు మర్రిపాడు రెవిన్యూ



పరిధిలో ప్రభుత్వం సేకరించిన భూములే ఇప్పుడు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లోని లోపాలు, అధికారుల నిర్లక్ష్యం పెట్టుబడిగా భూ ఆక్రమణ దారులు జాతీయ రహదారి వెళ్లే మార్గాన్ని గుర్తించి అక్కడ ఉండే ప్రభుత్వ పొలాల్లో తమ పేర్లను ఆన్లైన్లో ఎక్కించి టెన్‌వన్,మాన్యూవల్ అడంగల్ ను మాయం చేసి అసలు పట్టాదారులను బురిడీ కొట్టిస్తున్నారు.

ఆన్లైన్ ముసుగులో అక్రమార్కులు సామాన్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల దోపిడీకి తెరలేపారు.

బద్వేల్ -కృష్ణపట్నం జాతీయ రహదారి 67 నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాత రికార్డులు మాయంచేసి రెవిన్యూ కళ్ళు గప్పి లక్షలు దోచిపెట్టడానికి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ద్వారా జెన్యూన్ సర్టిఫికెట్ పొందడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నట్లు బహిరంగ రహస్యంగా గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. అయితే సమర్థ అధికారిగా పేరు తెచ్చుకొని మర్రిపాడు మండలంలో సామరస్య పాలన సాగిస్తున్న మండల తాసిల్దార్ భూచోరుల బాగోతం బయట పెడతారో లేదో వేచి చూడాలి.

# రేపు...ద్వారకాతిరుమల దేవస్థానంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కానున్నది.భక్తుల సౌకర్యార్థం సుమారు 29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక కట్టడాలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభిచనున్నారు.

దేవస్థానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు ప్రధాన ప్రాజెక్టులు భక్తులకు అందుబాటులోకి రానున్నాయి. అనివెట్టి మండపం (ఫేజ్-2): రూ. 12 కోట్లతో సర్వాంగ సుందరంగా నిర్మించిన ఈ మండపం ఆలయ వైభవాన్ని చాటిచెప్పనుంది. క్యూ కాంప్లెక్స్: రూ. 12.50 కోట్లతో దర్శనం కోసం వేచి ఉండే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా



ఆధునిక వసతులతో దీనిని తీర్చిదిద్దారు.శివాలయ రాజగోపురం: రూ. 4.50 కోట్లతో నిర్మించిన ఐదు అంతస్తుల రాజగోపురం భక్తులకు కనువిందు చేయనుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ప్రముఖులు తరలివస్తున్నారు. ముఖ్య అతిథిగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరుకానున్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఈ సభకు అధ్యక్షత వహించనున్నారు.కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ పర్యవేక్షిస్తున్నారు. దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త రాజా సూరానేని వెంకట సుధాకరరావు, ఈఓ వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ఈ కొత్త వసతుల కల్పనతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇకపై మరింత మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని దేవస్థానం అధికారులు తెలిపారు .

# ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జుత్తుగ నాగరాజు ఆకస్మిక తనిఖీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు జుత్తుగ నాగరాజు గురువారం ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో భక్తులకు, విద్యార్థులకు అందుతున్న వసతులు మరియు ప్రస్తుతం కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్ నిర్వహణను ఆయన స్వయంగా పరిశీలించారు.

ముందుగా ఆయన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం నేరుగా శాఖా గ్రంథాలయానికి చేరుకుని అక్కడి రికార్డులను, పుస్తకాల నిల్వను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ జుత్తుగ నాగరాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఈ వేసవి శిబిరాలు సుమారు 40 రోజుల పాటు అట్టహాసంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

సెలవుల్లో విద్యార్థులు ఎండలో తిరగకుండా గ్రంథాలయాలకు వచ్చి తమ జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.

కేవలం పుస్తక పఠనమే కాకుండా, విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా చెస్, క్యారమ్స్ వంటి క్రీడలను కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

లైబ్రేరియన్ రామకృష్ణ గ్రంథాలయానికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరగా, చైర్మన్ సానుకూలంగా స్పందించారు.



విద్యార్థులకు అవసరమైన కొత్త పుస్తకాలు లేదా ఇతర మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు పంపితే తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కార్యక్రమం అనంతరం గ్రంథాలయ అధికారులు మరియు పాఠకులు చైర్మన్ నాగరాజుని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ హెల్పర్ బట్టు మణి, రిసోర్స్ టీచర్ వల్లి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# డిండి ఐటిఐలో దరఖాస్తుల ఆహ్వానం




**జనసముద్రం న్యూస్ మే 07: డిండి :-**


నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ/ ఏటిసిలో వివిధ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు అడ్మిషన్ల కొరకై 14-05-2026 నుండి 08-06-2026 వరకు ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అడ్మిషన్ల కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై,14 సంవత్సరాల వయస్సు పైబడిన అభ్యర్థులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్,దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.ఆన్లైన్ అప్లికేషన్ కొరకు ఎస్ఎస్సి మెమో,4 నుండి 10వ తరగతి వరకు బోనఫైడ్,కుల ధ్రువీకరణ పత్రములు,ఈమెయిల్ ఐడి,ఫోన్ నెంబర్,పాస్ ఫోటో మరియు ఆధార్ కార్డు అవసరమని తెలిపారు.ఆన్లైన్ అప్లైకి అభ్యర్థుల ఆధార్ కార్డులోని పేరు,పుట్టిన తేదీ ఎస్ఎస్సి మెమో ప్రకారం ఉండాలని,ఆన్లైన్ అప్లికేషన్ చేయడానికి 100 రూపాయల రుసుము ఆన్లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ సూచించారు.

# వారి కన్నా, రాబందులే నయం

**నెల్లూరు, మే 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు పెద్ద ఆసుపత్రిలోని సిబ్బంది రాబందుల కంటే ముందుంటారు. ఈ ఆస్పత్రిలో రోజుకు సుమారు మూడు పోస్టుమార్టం జరుగుతాయి.

తమ వారిని పోగొట్టుకొని దుఃఖములో ఉన్న వారి నుంచి పోస్టుమార్టం చేసేందుకు బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రశ్నించిన వైద్యున్ను కూడా ఇబ్బందులకు గురిచేసిన సంఘటన ఇటీవల సంచలనమైంది. ఇక్కడ అధికారులు నామమాత్రంగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపించి రోగులకు న్యాయం




చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# భక్తులచే కొండలమ్మ సన్నిధిలో దుకాణాల సముదాయం.

## నేడు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ప్రారంభం...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.07.**

మండలంలోని వేమవరంలో వేంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తులు విరాళాలతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ఇటీవల నిర్మించారు. ఈ సముదాయాన్ని గురువారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు గురువారం విలేకరులకు తెలిపారు.

# కాళీపట్నం లో చోరీ కేసు నమోదు


**మొగల్తూరు మే 07 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరుమండలం కాళీపట్నం పడమర గ్రామపంచాయతీ పరిధిలో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లోకి గుర్తుతెలియని దొంగలు చొరబడి రూ.20,000 విలువైన బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.గ్రామానికి చెందిన ముస్కుడి బాల కుమార్ (ఐరన్, రాడ్ బెండింగ్ కార్మికుడు) తన కుటుంబంతో కలిసి ఈనెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు దెయ్యాలతిప్ప గ్రామంలో ఒక శుభకార్యానికి వెళ్లారు. అదే రోజు సాయంత్రం 5 గంటల సమయంలో అతని తల్లి, సోదరి తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి పరిశీలించగా, అలమరాలో దాచిన అర కాసు బంగారు ఉంగరం, 10 తులాల వెండి పట్టీలు, రెండు వెండి దీపపు ప్రమిదలు మాయమైనట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# టెన్త్ ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు.

## జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు.



**నెల్లూరు, మే 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లాలోని 288 ప్రభుత్వ పాఠశాలలో 2, 862 విద్యార్థులు ఫెయిల్ అయ్యారు అన్నారు. వీరికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు డీఈవో బాలాజీ రావు జనసముద్రం జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ విషయం తెలియపరిచారు. సప్లమెంటరీ పరీక్షల కోసం ప్రత్యేక క్లాసులు నిర్వహించి శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్స్ సైతం రూపొందించామని వాటి ఆధారంగా టీచర్లు క్లాసులో నిర్వహిస్తారని డీఈవో తెలిపారు.

# పంచాయతీలకు యు.పి.ఎస్ పరికరాలు సరఫరా

**మొగల్తూరు మే 7 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ప్రభుత్వం వారు మొగల్తూరు మండలంలో 17 గ్రామ పంచాయతీలకు యు.పి.ఎస్. పరికరాలను సరఫరా చేసిందని మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి గురువారం విలేకరులకు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ పనులు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరా అర్థాంతంగా నిలిచిపోవడంతో కంప్యూటర్ లో చేపట్టిన రికార్డు పనులు సేవ్ చేసుకునేందుకు యు.పి.ఎస్. పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా కొంత సమయం నిలిచిపోయినప్పటికీ యుపిఎస్ ద్వారా కంప్యూటర్ పనులు కొంతవరకు సేవ్ చేసుకుని ముందుకు కొనసాగించ వచ్చునని ఆయన తెలిపారు. త్వరలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.








# దేవుళ్ళ సుప్రజ ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్,మాచర్ల, మే 7 (ఈరోజు పత్రిక ప్రతినిధి):**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 8వ వార్డు లో దేవళ్ళ సుప్రజ ఓణిల ఫంక్షన్ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, బుల్లి రెడ్డి, మంజుల వెంకటేశ్వర్లు చల్లా రాజారత్నం మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ పక్షిని కాపాడిన యువకులకు గ్రామస్తుల అభినందనలు

## ఎల్కతుర్తిలో మానవత్వం చాటిన గ్రామ యువకులు

**ఎల్కతుర్తి, మే 07,(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మానవత్వాన్ని చాటుతూ గ్రామ యువకులు జాతీయ పక్షి నెమలిని రక్షించారు.మండల కేంద్రంలోని పంట పొలాల్లో సంచరిస్తున్న నెమలిని కోతులు వెంబడించి తీవ్రంగా గాయపరిచాయి.

పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గాయాలతో అలమటిస్తున్న నెమలిని గమనించిన గ్రామ యువకులు వెంటనే స్పందించి కోతుల బారి నుంచి రక్షించారు. అనంతరం దానికి నీరు అందించి దాహాన్ని తీర్చారు.తర్వాత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుకు సమాచారం అందించగా, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని నెమలిని స్వాధీనం చేసుకున్నారు. చికిత్స నిమిత్తం జూ పార్క్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం నెమలి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని



పేర్కొన్నారు.జాతీయ పక్షిని కాపాడిన గ్రామ యువకులను గ్రామస్తులు, అటవీ శాఖ అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యుడు వొడితల యువసేన అధ్యక్షుడు చిట్టి గౌడ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ జనగాని ప్రవీణ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోడిశాల వినయ్, జంపాల సాయి కృష్ణ, సన్నీ, సాత్విక్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, కొమ్మిడి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు టు నెల్లూరు హైవే తో 31 గ్రామాలకు మహర్దశ.




**నెల్లూరు, మే 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

బద్వేలు టు నెల్లూరు నాలుగో లైన్ల జాతీయ రహదారి రాకతో 31 గ్రామాలకు మహర్దశ పట్టనుంది. దీంతో దీంతో బద్వేలు, గోపవరం, మర్రిపాడు, పడమటి నాయుడు పల్లి, చుంచులూరు, పల్లవోలు, పొంగూరం, అనంతసాగరం, బొమ్మవరం, తో సహా ఆ రహదారిలోని 31 గ్రామాల మధ్య జాతీయ రహదారి రానుంది. ఎక్కువగా మెట్ట ప్రాంతాల మీదగా వెళ్తుండడంతో భూ సేకరణలో ఆ ప్రాంత ప్రజలకు కొంత ఊరట లభిస్తుంది

## మాచర్ల పట్టణం లో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 7 ;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 22,23,13వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుడిగాలి పర్యటన చేసి, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, వార్డులోని పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోపాటు టిడిపి సీనియర్ నాయకులు బూత్ ఇంచార్జ్,లు కూటమి నాయకులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,



మున్సిపల్ కమీషనర్ వేణుబాబు, టిడిపి మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ, షేక్ జానీ భాష మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram